ఐపీవో పేరుతో 5.27 కోట్ల కుచ్చుటోపీ

పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయంటూ నమ్మించి, ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)ల పేరుతో సైబర్ మోసగాళ్లు ఓ వ్యక్తి ఖాతా నుంచి ఏకంగా రూ.5.27 కోట్లు కొల్లగొట్టారు. ఆ మోసగాళ్లకు తమ బ్యాంకు ఖాతాలను అందించి సహకరించిన నలుగురు వ్యక్తులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన బాధితుడు 'స్టాక్ మార్కెట్‌లో లాభదాయకమైన రాబడి' అనే ప్రకటనలు చూశాడు. స్టాక్స్‌పై కొంత అవగాహన ఉన్న అతను ఈ ఏడాది మే నెలలో 'ఏ117 ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్' అనే వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేయబడ్డాడు. దీంతో జూలైలో లిస్ట్ అయ్యే ఐపీవోల్లో పెట్టుబడి పెట్టాలని ఆ గ్రూప్ అడ్మిన్ అంకుర్ కేడియా చెప్పాడు. అతని సూచనల మేరకు బాధితుడు విడతలవారీగా వివిధ ఖాతాలకు రూ.5.27,69,000 బదిలీ చేశాడు. ఆరంభంలో ఆ డబ్బు రెట్టింపు వచ్చినట్టు మోసగాళ్లు చూపినప్పటికీ అందులో బాధితుడు రూ.45 వేలు మాత్రమే విత్‌డ్రా చేయగలిగాడు. దీంతో మోసపోయానని గుర్తించి సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అతను డబ్బు పంపిన బ్యాంకు ఖాతాలను పరిశీలించగా.. అవి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన రామన్ మురళీ కృష్ణన్, సామినేని మాధవరావుకు చెందినవని వెల్లడైంది. కమీషన్ కోసం వారితో రవీందర్‌రెడ్డి, రవి అనే వ్యక్తులు 14 కరెంట్ ఖాతాలను తెరిపించారని, వాటిలో రెండు ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా 51 సైబర్ నేరాలకు పాల్పడ్డారని తేలడంతో ఆ నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 11 చెక్‌బుక్‌లు, 23 సిమ్‌కార్డులు, 10 ఏటీఎం కార్డులు, 1 స్వైపింగ్ మెషీన్, 3 ల్యాప్‌టాప్‌లు, రబ్బర్‌స్టాంప్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేరంలో కీలకపాత్ర పోషించిన మరో వ్యక్తి కోసం వేట మొదలుపెట్టారు. నిందితుల అరెస్టులో ముఖ్యపాత్ర పోషించిన ఎస్సై దేవేందర్‌సింగ్, డీఎస్సై కేవీఎం ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ మహేందర్, ఎస్ఐ శివకుమార్, కానిస్టేబుళ్లు ఎస్ ప్రవీణ్, క్రాంతి కుమార్, శివ బృందాన్ని డీజీ శిఖాగోయెల్ అభినందించారు.

నేడు గురుకుల టీచర్ల 'మహా ధర్నా'

టీఎస్‌యూటీఎఫ్, గురుకుల టీచర్ల జేఏసీ

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్-గురుకుల టీచర్ల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద 'మహాధర్నా' నిర్వహించనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, సెక్రటరీ చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలు పరిష్కరించేదాకా ఉద్యమిస్తామని వారు తెలిపారు. గత కొన్నిరోజులుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలకు కొనసాగిస్తున్నామని, దానికి కొనసాగింపుగా ఈ మహాధర్నా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో 3,664కు పైగా యూపీఎస్ పాఠశాలల విలీనం పేరుతో మూసివేయాలని ప్రతిపాదనలతో పేద విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఇంటర్ విద్యను రద్దుచేసి దాని స్థానంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం చేసిన ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీలు కోదండరాం, తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ నాగేశ్వర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత ఆర్ కృష్ణయ్య, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నున్నట్టు తెలిపారు. ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో గురుకుల టీచర్లు పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

'హైదరాబాద్ టు అయోధ్య'

- **ఏడు నగరాలకు కొత్తగా విమాన సర్వీసులు**
- **కాన్పూర్, అయోధ్యకు ఇప్పటికే ప్రారంభం**
- **నేటి నుంచి ప్రయాగ్‌రాజ్, ఆగ్రా మధ్య సేవలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నుంచి దేశంలోని పలు ప్రధాన పట్టణాలకు నూతన విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. ఇటీవలే హైదరాబాద్ నుంచి రాజ్‌కోట్, అగర్తలా, జమ్ము మధ్య విమాన సర్వీసులు ప్రారంభం కాగా, తాజాగా శుక్రవారం మరికొన్ని ప్రధాన నగరాలకు సేవలు మొదలయ్యాయి. హైదరాబాద్ - కాన్పూర్, అయోధ్యకు మధ్య వారానికి నాలుగు రోజుల సర్వీసు శుక్రవారం నుంచి ప్రారంభమైంది. శనివారం నుంచి హైదరాబాద్ - ప్రయాగరాజ్, ఆగ్రా ప్రధాన నగరాల మధ్య వారానికి మూడు రోజుల విమాన సర్వీసు సైతం అందుబాటులోకి రానున్నది. నూతన విమాన సర్వీసుల ప్రారంభంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

ఎడ్‌సెట్‌లో మరో 6,928 సీట్లు భర్తీ

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సులో మరో 6,928 సీట్లు భర్తీ అయ్యాయి. రెండో విడత వెబ్ కౌన్సెలింగ్‌లో ఆయా సీట్లు నిండాయి. కౌన్సెలింగ్‌కు 11,087 మంది హాజరుకాగా, 9,616 సీట్లకు 6,928 సీట్లు నిండాయి. వీటిని దక్కించుకున్న వారు 30లోపు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ రమేశ్‌బాబు సూచించారు.

'ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించండి'

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని టీచర్లకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని టీచర్ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, సరోత్తం రెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే ఈ అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తిచేయగా, కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖరాస్తానని సీఈవో హామీనిచ్చినట్టు వారు తెలిపారు.

30 నుంచి ఐసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఐసెట్‌లో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 30 నుంచి స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన వెల్లడించారు. 30న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, అక్టోబర్ 1న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 1,2న వెబ్ ఆప్షన్ల నమోదు, 4న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. సీట్లు పొందిన వారు 4, 5న ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, 5 నుంచి 7 వరకు కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 6న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడించారు.

3,4న తెలుగు వర్సిటీ ప్రవేశ పరీక్షలు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 27: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25విద్యా సంవత్సరానికి వివిధ కోర్సులలో అక్టోబర్ 3,4న ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్టు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్ శుక్రవారం ప్రకటించారు. బీఎఫ్ఏ శిల్పం, చిత్రలేఖనం, ఎం పీఏ నృత్యం, ఎం పీఏ జానపదం ప్రాయోగిక పరీక్షను, ఎంఏ చరిత్ర, సంస్కృతి, పర్యాటకం కోర్సులకు, పీజీ డిప్లొమా, డిప్లొమా లలిత సంగీతం ప్రాయోగిక పరీక్షను, సర్టిపికేట్ కోర్సులు యానిమేషన్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీల ప్రవేశ పరీక్షను 3న బాచుపల్లిలో నిర్వహిస్తామని తెలిపారు. ఎంఏ తెలుగు కోర్సును వరంగల్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. ఎంఏ జ్యోతిష్యం, ఎంఏ కమ్యూనికేషన్ జర్నలిజం, ఎంఏ తెలుగు కోర్సుల ప్రవేశ పరీక్షను అక్టోబర్ 4న బాచుపల్లిలో నిర్వహిస్తామని తెలిపారు. బీఎఫ్ఏ ప్రాయోగిక పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు డ్రాయింగ్ బోర్డు, పెన్సిళ్లను వారే తెచ్చుకోవాలని సూచించారు. 28నుంచి తెలుగు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.pstu.cet.org ద్వారా హాల్ టికెట్లను పొందవచ్చని సూచించారు.

15 వరకు ఇంటర్ ప్రవేశాల గడువు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్టు తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు ప్రకటించింది. ప్రభుత్వ కళాశాలల్లో రూ.500 జరిమానాతో, ప్రైవేటు కళాశాలల్లో జరిమానా లేకుండా అక్టోబర్ 15 వరకు ప్రవేశం పొందేందుకు అవకాశం కల్పించారు. ప్రభుత్వ గుర్తింపు కళాశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటర్ బోర్డు సూచించింది.

3 వరకు గేట్ దరఖాస్తుల గడువు

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్(గేట్) దరఖాస్తుల గడువును ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూర్కీ పొడిగించింది. దరఖాస్తుల గడువు 26తో ముగియగా, తాజాగా అక్టోబర్ 3 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశమిచ్చింది. అక్టోబర్ 7 వరకు ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చు. గేట్ పరీక్షలను 2025 ఫిబ్రవరి 1, 2, 15, 16న నిర్వహించనున్నారు.

డిక్లరేషన్‌పై సంతకం తప్పనిసరి

- **అన్యమతస్థుల కోసం టీటీడీ కీలక నిర్ణయం**

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానం సంచలన నిర్ణయం తీసుకున్నది. స్వామివారి దర్శనానికి వచ్చే హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనల బోర్డులను ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసింది. కానీ, కొన్ని గంటల్లోనే వాటిని తొలగించింది. అన్యమతస్థులు ఎవరైనా స్వామివారి దర్శనం కోసం వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల స్పష్టంచేశారు. తిరుమలను హిందూయేతరులు సందర్శించినపుడు డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన ఎప్పటి నుంచో ఉన్నట్టు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్‌ను తిరుమలకు వెళ్లొద్దని ఎవరూ చెప్పలేదని, ర్యాలీలు, జన సమీకరణలు చేయొద్దని మాత్రమే చెప్పినట్టు వివరించారు. కాగా, తిరుమల లడ్డూ విషయమై నటుడు ప్రకాశ్‌రాజ్ స్పందించాల్సిన అవసరం లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

జగన్ తిరుమల పర్యటన రద్దు

- **మానవత్వమే తన మతమన్న వైసీపీ అధినేత**

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే తెలంగాణ): వైసీపీ అధినేత వైఎస్ జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. తిరుపతి లడ్డూ వివాదం నేపథ్యంలో ఆయన శుక్రవారం సాయంత్రం తిరుమలకు వెళ్లి శనివారం స్వామివారిని దర్శించుకోవాలని తొలుత అనుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలకు దిగుతామని ఇటు హిందూ సంఘాలతోపాటు పలువురు రాజకీయ నాయకులు ప్రకటించడంతో జగన్ తన పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడుతూ 'నా తండ్రి వైఎస్సార్ అనేక సార్లు తిరుమలను దర్శించుకున్నారు. సీఎంగా నేను 5 సార్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించాను. నా మతమేంటో ప్రజలందరికీ తెలుసు. నేను నాలుగు గోడల మధ్య బైబిల్ చదివితే తప్పేముంది. బయటకు పోతే హిందూత్వాన్ని, ముస్లిం, సిక్కు మతాలను గౌరవిస్తా.. అనుసరిస్తా. తిరుమలకు వస్తానంటే డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం శోచనీయం. నా మతం మానవత్వం. డిక్లరేషన్‌లో రాసుకుంటే రాసుకోండి' అని స్పష్టం చేశారు.



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 1.00,4.30,8.00,11.30,3.00,6.30,10.00 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 7.45,11.00,2.30,6.00,9.30

సంధ్య 70 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.30,2.00,6.30,9.00

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 7.45AM

SVC CINEMAS **శ్రీలక్ష్మీ** - కర్నూర్‌ఘాట్ 4.00 8.00,11.30,3.00,6.30,10.00

SVC CINEMAS **ఈశ్వర్** - అత్తాపూర్ 4.00 8.00,11.30,3.006.30,10.45

శ్రీసాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 7.30,11.15,2.45,6.30,10.15

PRASADS **ప్రసాద్** - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00 9.00,9.15,9.30,9.45,12.15,12.25, 12.30,12.45,1.00,3.30,3.45,3.45, 4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30 10.00,10.15,10.25,10.30,10.45

PVR **ఆర్.కె** - బంజారాహిల్స్ 8.00,9.25,11.35 3.10,4.00,6.45,7.35,10.20,11.10

PVR **పెంట్రల్‌మాల్** ఎ/సి - పంజాగుట్ట 8.00,8.20 8.40,8.55,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00

PVR **ఇనార్బిట్‌మాల్** - మాదాపూర్ 8.00,8.20 8.40,9.00,9.25,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00

PVR **నెక్సస్ మాల్** - కూకట్‌పల్లి 7.50,8.10,8.30 8.35,8.50,9.35,9.50,11.25,11.45,12.05, 12.25,3.00,3.20,3.40,4.00,6.35,6.55 7.15,7.35,10.10,10.30,10.50,11.00 తెలుగు: 4DX: 9.00,12.20,3.40,7.00,10.20

PVR **నెక్సెట్ గలేలియా** ఎ/సి - పంజాగుట్ట 8.00,8.10,8.20,8.30,8.40,9.50,11.35, 11.55,12.05,12.15,3.10,3.40,3.50,6.45 7.15,7.15,7.25,10.20,10.50,11.00

PVR **ఐకాన్** - హైటెక్ సిటీ 8.00,8.20,8.40, 11.35,11.55,12.15,3.10,3.30,6.45 7.05,7.30,10.20,10.40,11.05

PVR **ATRIUM** మాల్ - గచ్చిబౌలి 8.00,8.20,8.40 9.05,11.35,11.55,12.15,3.10,3.30,3.50 6.45,7.05,7.25,10.20,10.40,11.00

PVR **PRISM** మాల్ ఎ/సి - గచ్చిబౌలి 8.00,8.20,9.50,11.35,11.55,3.10,3.30 4.25,6.45,7.05,10.20,10.40,11.00

Cinepolis **లులు మాల్** - కూకట్‌పల్లి 8.00,8.30 9.30,11.30,12.00,3.00,3.30,3.55,6.30 7.00,7.40,10.00,10.30,10.45,11.00

Cinepolis **CCPL** - మల్కాజ్‌గిరి 8.00,8.30 9.30,9.45,11.30,12.00,12.45, 1.00,1.00,3.00,3.30,6.30,7.00, 7.30,10.00,10.30,10.55,11.00

Cinepolis **డి.ఎల్.ఎఫ్** - ఉప్పల్ 8.00,9.20 8.30,9.45,10.30,11.30,12.00,1.15 ,3.00,3.30,3.35,5.10,6.30,7.00,7.4 5,10.00,10.30,10.45,11.10,11.15

Cinepolis **మంత్రామాల్** - అత్తాపూర్ 8.00,8.30 9.45,10.00,11.30,12.00,1.00,3.00,3.30 3.30,6.30,7.00,7.45,10.00,10.30

సుధ ఎ/సి - శాలిబండ 8.30,9.00 9.30,12.00,12.30,1.00,3.30,4.00, 4.30,7.00,7.30,7.35,10.30,11.00

INOX **ఐనాక్స్** - బంజారాహిల్స్ 8.00,8.20,8.40 9.30,11.35,11.55,12.15,3.10,3.30,3.50 6.45,7.00,7.25,10.20,10.40,11.00

INOX **జి.ఎస్.ఎమ్** - మదీనాగూడ 8.00,8.20,8.40 10.45,11.15,11.35,11.55,12.15,2.20 2.50,3.10,3.00,3.50,5.55,6.25,6.45,7.05 7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00

INOX **సత్వనెక్సిస్ మాల్** - కవాడిగూడ 8.00,9.00,9.40 11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00 7.25,9.30,10.00,10.30,11.00,9.00,6.55,10.40

INOX **అశోక** ఎ/సి - వై.జంక్షన్ 8.00,8.40,9.10 10.45,11.45,12.15,2.20,3.20,3.50,5.55 6.55,7.25,9.30,10.20,10.30,11.00

శాంతి - నారాయణగూడ 11.00,2.30,6.00,9.30

తారకరామ - కాచిగూడ 7.30,11.00,2.15,6.00,9.15

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 10.30,2.15,6.00,9.45

లక్ష్మీ కళా కాంప్లెక్స్ - మూసాపేట్ 7.30,11.00,2.45,6.20,9.45

ముక్తా సెన్సేషన్స్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 10.452.30,6.00,9.30

అంజలి - సికింద్రాబాద్ 11.00,2.30,6.15,9.45

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 7.30,11.15,2.45,6.15,9.45

ముల్లికార్జున - కూకట్‌పల్లి 7.45AM

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30

కోణార్క్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీరాములు - మూసాపేట్ 7.45,11.30,2.45,6.30,10.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,11.05,2.45,2.50 6.30,6.35,10.10,10.15

రంగ ఎ/సి - జేడీమెట్ల 7.30 11.00,2.15,6.00,9.30

మిరజ్ సినిమాస్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00 4.20,7.10,7.50,10.00,10.40,11.20

మిరజ్ సినిమాస్ ఎ/సి - ఐడిపిఎల్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00 4.20,7.10,7.50,10.00,10.40,11.20

మిరజ్ సినిమాస్ ఎ/సి - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00 4.20,7.10,7.50,10.00,10.40,11.20

రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 8.20,10.00 11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20

లక్ష్మినరసింహ ఎ/సి - మియాపూర్ 8.20,10.00 11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20

ఎఎంఆర్ మాల్ ఎ/సి - మోతాలి 8.15,8.45,9.15,10.00,11.45,12.15, 12.45,1.45,3.20,3.45,4.15,4.30,6.50 7.15,7.45,10.20,10.45,11.00,11.15

MOVIETIME **ప్లాటినమ్** - అమీర్‌పేట్ 4.30,5.00,5.30 6.00,8.00,8.30,9.00,9.30,11.30,12.00 12.30,1.00,3.00,3.30,4.00,4.30,6.30, 7.00,7.30,10.00,10.30,11.00,11.30

MOVIETIME **ప్రైమ్‌మాల్** - సనత్‌నగర్ 4.00,4.30,5.30 7.30,8.00,9.00,11.00,11.30,12.30,2.30 3.00,4.00,6.30,7.30,9.00,10.00,11.00

MOVIETIME **ప్లాటినమ్** - గచ్చిబౌలి 4.00,4.30,5.00 5.30,6.00,7.30,8.00,8.30,9.00,9.30, 11.00,11.30,12.00,12.30,2.30,3.00 3.30,4.00,4.30,6.30,7.00,7.30,9.00, 10.00,10.30,11.00,11.30,12.00

ASIAN **ఎంక్యూబ్** - అత్తాపూర్ 9.00,9.10 9.20,12.30,12.40,3.40,3.50,4.00, 7.00,7.20,10.20,10.30,10.40,7.10

ASIAN **ఏఏపీ స్క్వేర్** - ఉప్పల్ 9.00,9.10 9.20,9.45,12.20,12.30,12.40,1.00, 3.40,3.50,4.00,7.10,7.20,7.30, 7.40,10.20,10.30,10.40

ASIAN **ఎం.జె.ఆర్** - నారపల్లి 9.00,9.10 9.20,12.20,12.30,12.40,3.40,3.50, 7.00,7.10,7.20,10.20,10.30,10.40

AMB **ఎఎంబి** ఎ/సి - గచ్చిబౌలి 8.15,8.20,8.30 8.45,9.30,10.00,11.35,11.55,12.10,2. 55,3.20,3.50,4.10,6.15,6.20,6.25,6.45 7.10,9.40,10.15,10.25,10.35,9.45

ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 8.45,9.00,9.10 9.15,12.00,12.20,12.30,3.20,3.45,4.00, 7.00,7.10,7.20,10.00,10.25,10.30,10.30

మంత్రామాల్ - అత్తాపూర్ 8.00,8.30 9.45,10.00,11.30,12.00,1.00,3.00,3.30 3.30,6.30,7.00,7.45,10.00,10.30

సుధ ఎ/సి - శాలిబండ 8.30,9.00 9.30,12.00,12.30,1.00,3.30,4.00, 4.30,7.00,7.30,7.35,10.30,11.00

ఐనాక్స్ - బంజారాహిల్స్ 8.00,8.20,8.40 9.30,11.35,11.55,12.15,3.10,3.30,3.50 6.45,7.00,7.25,10.20,10.40,11.00

జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 8.00,8.20,8.40 10.45,11.15,11.35,11.55,12.15,2.20 2.50,3.10,3.00,3.50,5.55,6.25,6.45,7.05 7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00

ఎం.పి.మాల్ - కాచిగూడ 8.00,8.20,9.40 11.30,12.00,3.00,3.30,6.40,7.05,10.15,10.40

సత్వనెక్సిస్ మాల్ - కవాడిగూడ 8.00,9.00,9.40 11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00 7.25,9.30,10.00,10.30,11.00,9.00,6.55,10.40

అశోక ఎ/సి - వై.జంక్షన్ 8.00,8.40,9.10 10.45,11.45,12.15,2.20,3.20,3.50,5.55 6.55,7.25,9.30,10.20,10.30,11.00

ఏవిఆర్ - మూసారంబాగ్ 8.00,8.20,8.40 9.10,10.15,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00

ఏవిఆర్ - ఎర్రమంజిల్ 8.00,8.20,8.30 8.40,10.20,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25,10.20,10.30,10.40,11.00 తెలుగు: 4DX: 9.00,12.20,3.40,7.00,10.20

ఏవిఆర్ - మూసారంబాగ్ 8.00,8.20,8.40 9.10,10.15,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00

ఏవిఆర్ - బంజారాహిల్స్ 8.00,9.25,11.35 3.10,4.00,6.45,7.35,10.20,11.10

ఏవిఆర్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00 4.20,7.10,7.50,10.00,10.40,11.20

ఏవిఆర్ - ఐడిపిఎల్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00 4.20,7.10,7.50,10.00,10.40,11.20

ఏవిఆర్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00 4.20,7.10,7.50,10.00,10.40,11.20

ఏవిఆర్ - మియాపూర్ 8.20,10.00 11.50,3.20,4.20,6.50,7.50,10.20,11.20

ఏవిఆర్ - మోతాలి 8.15,8.45,9.15,10.00,11.45,12.15, 12.45,1.45,3.20,3.45,4.15,4.30,6.50 7.15,7.45,10.20,10.45,11.00,11.15

ఏవిఆర్ - కూకట్‌పల్లి 7.50,8.10,8.30 8.35,8.50,9.35,9.50,11.25,11.45,12.05, 12.25,3.00,3.20,3.40,4.00,6.35,6.55 7.15,7.35,10.10,10.30,10.50,11.00 తెలుగు: 4DX: 9.00,12.20,3.40,7.00,10.20

ఏవిఆర్ - పంజాగుట్ట 8.00,8.20 8.40,8.55,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25,10.20,10.40,11.00

ఏవిఆర్ - ఖైరతాబాద్ 8.00,8.20,8.40 9.30,11.35,11.55,12.15,3.10,3.30,3.50 6.45,7.00,7.25,10.20,10.40,11.00

ఏవిఆర్ - ఐకాన్ - హైటెక్ సిటీ 8.00,8.20,8.40, 11.35,11.55,12.15,3.10,3.30,6.45 7.05,7.30,10.20,10.40,11.05

ఏవిఆర్ - ATRIUM మాల్ - గచ్చిబౌలి 8.00,8.20,8.40 9.05,11.35,11.55,12.15,3.10,3.30,3.50 6.45,7.05,7.25,10.20,10.40,11.00

ఏవిఆర్ - PRISM మాల్ ఎ/సి - గచ్చిబౌలి 8.00,8.20,9.50,11.35,11.55,3.10,3.30 4.25,6.45,7.05,10.20,10.40,11.00

ఏవిఆర్ - ఎ.ఎస్.రావునగర్ 8.00,8.20,8.40 9.10,10.15,11.35,11.55,12.15,3.10,3.30 3.50,6.45,7.05,7.25